# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

36 - లాజరు మరియు ధనవంతుడు

(LAZRUS AND THE RICH MAN)



సమర్పించినవారు


36 - లాజరు మరియు ధనవంతుడు
(LAZRUS AND THE RICH MAN)
బైబిల్ కథలు- చదవండి రంగులు వేయండి
Bible Stories for Children to Read and Color

## *36 - లాజరు మరియు ధనవంతుడు* (LAZRUS AND THE RICH MAN)

*లూకా 16:19-31*

ఈ కథ ఇద్దరి మనుష్యుల గురించి మరియు వారు చనిపోయిన తర్వాత వారికి ఏమి జరిగినది అనుదానిని తెలియజేయుచున్నది. వారిలో ఒకడు చాల ధనవంతుడు మరియు ఇంకొకడు చాలా పేదవాడు.

ఆ పేదవాడు జీవించిఉన్న రోజులలో ఆహారము కొరకు బిక్షమడుగువాడు. ఆ పేదవాడు ఆ ధనవంతుని ఇంటవాకిట పడియుండి, అతని బల్లమీదనుండి పడు రొట్టెముక్కలతో ఆకలి తీర్చుకొనుచుండెను. ఆ పేదవాడు కురుపులతో బాధపడుచుండగా కుక్కలు వచ్చి వాటిని నాకి అతనికి సహాయము చేయుచుండెను. ఆపేదవాడు చనిపోగా దేవదూతలు అతనిని పరలోకమునకు కొనిపోయిరి.

ధనవంతుడు కూడా చనిపోయెను మరియు అతడు పాతాళములో శ్రమపెట్టబడుటకు వెళ్ళెను. పేదవాడు పరలోకములో ఉండి సంతోషముగా ఉండుటను అతడు చూడగలిగెను. ఆ ధనవంతుడు తనకు సహాయము చేయమని అడిగినాడు కాని వారిరువురి మధ్య ఎవరూకూడా దాటజాలని దూరము ఉన్నదని అందువలన ఎవరుకూడా ఇప్పుడు సహాయము చేయుటకు వీలు లేదని తెలుపబడెను. అప్పుడు ఆ ధనవంతుడు భూమిమీద ఉన్న తన ఐదుగురు సహోదరులకు ఎవరైన వాక్యమును ప్రకటించి సహాయము చేయుటకు వెళ్ళుదురేమోనని అడిగెను. అనగా చనిపోయినవారిలోనుండి ఎవరైన బ్రతికి వెళ్ళి తన సహోదరులకు వాక్యమును ప్రకటించినట్లయిన వారు ఈ నరకశిక్షను తప్పించుకొందురేమోనని దు:ఖముతో ఉన్న ఆ ధనవంతుని ఉద్దేశ్యము. ఆయతే అందుకు అక్కడ దేవుని వాక్యము ఉన్నదని తెలుపబడినది. ఎందుకనగా అవిశ్వాస హృదయాలను విశ్వాస హృదయాలుగా మార్చి వారు చనిపోయిన తరువాత పరలోక ఆశీర్వాదమును అందించగల శక్తి కేవలము దేవుని వాక్యమునకు మాత్రమే ఉన్నది.

ప్రార్థన

ప్రభువైన యేసూ! మేము నీ వాక్యమును త్రోసివేయక దానిని సంతోషముతో విని నేర్చుకొనునట్లు మాకు నేర్పుము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 8:47 ''దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు వినును. మీరు దేవుని సంబంధులుకారు కనుకనే మీరు వినరు.''

# బైబిల్ లోని జీవులు

## కుక్క



మనము ఎక్కడకు వెళ్ళినా కుక్కలను చూడగలము. ఎందుకనగా అవి మనతో ఎంతో స్నేహంగా ఉంటాయి కాబట్టి. అవి మనలను కాపాడాతాయి, మనతో ఆడతాయి మరియు మనము విచారముగా ఉన్నప్పుడు లేదా రోగముతో ఉన్నప్పుడు అవి మనతో ఎంతో స్నేహంగా ఉంటాయి.

పేద లాజరు రోగముతోను మరియు పేదరికముతో బాధపడుచున్నప్పుడు కూడా కుక్కలు అతనిని ఇష్టపడి తాము చేయగలిగిన సహాయము అతనికి చేసెను. అవి అతనితో కూడా ఉండి అతని కురుపులను నాకి అతని గాయములను శుభ్రము చేసెను.

# లూకా 6:20-26

20యేసు తన శిష్యుల వైపు చూసి ఈ విధంగా
అన్నాడు:

21"దీనులైన మీరు ధన్యులు. దేవుని రాజ్యం
మీది. ఇప్పుడు ఆకలితో ఉన్న మీరు
ధన్యులు. మీ ఆకలి తీరుతుంది. ఇప్పుడు
దుఃఖిస్తున్న మీరు ధన్యులు. భవిష్య
త్తులో మీరు నవ్వుతారు.

22"మనుష్యకుమారుని కారణంగా ప్రజలు
మిమ్మల్ని ద్వేషించినప్పుడు, మిమ్మల్ని దూరం చేసి
అవమానించినప్పుడు, మీ పేరే హానికరమైనదని వారు
భావించి నప్పుడు మీరు ధన్యులౌతారు!
23మీకు
పరలోకంలో గొప్ప బహుమతి లభిస్తుంది. కనుక యిది
జరిగిన రోజు ఆనందంతో గంతులు వెయ్యండి! వీళ్ళ
పూర్వీకులు కూడా ఆనాడు ప్రవక్తల పట్ల యిదే
విధంగా ప్రవర్తించారు.

24"ఓ ధనికులారా! మీకు శ్రమ తప్పదు!
మీరు అనుభవించవలసిన సుఖాన్ని యిది
వరకే అనుభవిం చారు!
25 కడుపులు నిండిన ప్రజలారా మీకు శ్రమ
తప్పదు. మీకు ఆహారం దొరకదు! నవ్వు
తున్న ప్రజలారా! మీకు శ్రమ తప్పదు!
మీరు దుఃఖిస్తారు. శోకిస్తారు!

26"పొగడ్తలుపొందే ప్రజలారా! మీకు శిక్ష తప్పదు!
వాళ్ళ పూర్వులు యిదే విధంగా అబద్ధప్రవక్తల్ని
పొగిడారు.